13-10-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ఓర్పు వహించండి, ఇప్పుడు మీ దుఃఖమయమైన రోజులు పూర్తయ్యాయి, సుఖమయమైన రోజులు వస్తున్నాయి, నిశ్చయబుద్ధి గల పిల్లల అవస్థ ఓర్పుతో కూడినదిగా ఉంటుంది"

ప్రశ్న:- ఎట్టి పరిస్థితిలోనూ వాడిపోకుండా ఉండేందుకు సహజమైన విధి ఏమిటి?

జవాబు:- బ్రహ్మా బాబా శ్యాంపుల్ ను సదా మీ ముందు ఉంచుకోండి. వారు ఎంతమంది పిల్లలకు తండ్రి, కొందరు సుపుత్రులుగా ఉంటారు, కొందరు కుపుత్రులుగా ఉంటారు, కొందరు సర్వీస్ చేస్తారు, కొందరు డిస్సర్వీస్ చేస్తారు, అయినా బాబా ఎప్పుడూ వాడిపోరు, గాభరా పడరు, మరి పిల్లలైన మీరెందుకు వాడిపోతారు? మీరు ఎట్టి పరిస్థితిలోనూ వాడిపోకూడదు.

పాట:- ఓర్పు వహించు మానవా... (ధీరజ్ ధర్ మనువా...)

ఓం శాంతి. ఓర్పు వహించు మానవా అని మనుష్యులకు చెప్పడం జరగదు. మనస్సు, బుద్ధి అనేవి ఆత్మలో ఉన్నాయి, ఈ విధంగా ఆత్మకే చెప్పడం జరుగుతుంది. పరమపిత పరమాత్మ తప్ప ఇంకెవ్వరూ ఆత్మకు - ఓర్పు వహించమని చెప్పలేరు, ఎందుకంటే ఓర్పు లేనివారికే ఓర్పును ఇవ్వడం జరుగుతుంది. ఒకవేళ ఈశ్వరుడు సర్వవ్యాపి అయినట్లయితే వారిని ఓర్పు లేనివారు అని అనలేరు. ఈ సమయంలో మనుష్యులందరూ ఓర్పు లేనివారిగా, దుఃఖితులుగా ఉన్నారు, కావుననే ఓర్పును ఇచ్చేందుకు, సుఖాన్ని ఇచ్చేందుకు తండ్రి వచ్చారు. ఇప్పుడు ఓర్పు వహించండి అని చెప్తారు. తండ్రి మహావాక్యాలు కేవలం మీ కొరకు మాత్రమే కాదు, వాస్తవానికి ఇవి మొత్తం ప్రపంచము కొరకు ఉన్నాయి. మెల్లమెల్లగా మొత్తం ప్రపంచమంతా వినడం మొదలుపెడుతుంది. ఎవరైతే వింటారో వారు వస్తూ ఉంటారు. సర్వుల సద్గతిదాత, దుఃఖహర్త ఒక్క తండ్రి మాత్రమే. ఇది దుఃఖ ప్రపంచము. ఇప్పుడు ఇవి మా ముక్తి, జీవన్ముక్తి రోజులు అని లేక కలియుగ పతిత ప్రపంచం నుండి విముక్తిని పొందే రోజులు అని పిల్లలు అర్థం చేసుకున్నారు. మీ బుద్ధిలో ఇది ఉంది, అది కూడా నంబరువారు పురుషార్థానుసారంగా ఉంది. ఇప్పుడు మేము ఈ దుఃఖ ప్రపంచం నుండి విముక్తులై మా సుఖధామంలోకి వెళ్తాము - అన్న ఓర్పు అందరికీ లేదు. పిల్లలైన మీకు కూడా స్థిరమైన నిశ్చయము ఉండాలి. మా సుఖమయమైన రోజులు ఇప్పుడు రాబోతున్నాయి, ఒకవేళ మేము శ్రీమతముపై నడుస్తూ ఉన్నట్లయితే. ఇందులో ఆశీర్వాదము లేక కృప మొదలైనవాటి విషయం లేదు. తండ్రి కూర్చొని చదివిస్తారు. సహజ స్వరాజ్య యోగాన్ని నేర్పిస్తారు. చదువును నాలెడ్జ్ అని కూడా అంటారు. పిల్లలైన మీకు శ్రేష్ఠ మతాన్ని ఇస్తున్నారు. మొట్టమొదట స్థిరమైన నిశ్చయం కావాలి, అప్పుడు ఇక వారు ఎప్పటికీ కింద-మీద అవ్వరు. పరబ్రహ్మములో ఉండేవారి గురించి చింత ఉండేది, వారిని పొందిన తర్వాత ఇంకేం కావాలి అని గానం చేస్తారు. ఆ తండ్రి నుండి స్వర్గ వారసత్వం లభిస్తుంది అన్న నిశ్చయమైతే ఉంది. కావున ఓర్పు మొదటే స్థిరమైనది లభిస్తుంది. ఇది అవినాశీ ఓర్పు. మనం శ్రీమతంపై శ్రేష్ఠాతి-శ్రేష్ఠమైన శ్రేష్ఠాచారీ రాజ్యభాగ్యాన్ని ఏ గొడవ, కొట్లాట లేకుండా స్థాపిస్తున్నాము అన్నది ఖచ్చితము. కావున వాడిపోవాల్సిన అవసరమేముంది. ఇంట్లో 10-12 మంది పిల్లలు ఉన్నా సరే, బాబాను చూడండి, వారికైతే వేలాది, లక్షలాది మంది పిల్లలు ఉన్నారు. ఎంతోమంది పిల్లలు హంగామా కూడా చేస్తారు. కొందరు సుపుత్రులు ఉంటారు, కొందరు కుపుత్రులు ఉంటారు, కొందరు సర్వీస్ చేస్తారు, మరికొందరు డిస్సర్వీస్ కూడా చేస్తారు. బాబా ఎప్పుడైనా గాభరా పడతారా? కావున పిల్లలు కూడా గాభరా పడకూడదు. గృహస్థ వ్యవహారంలో కూడా ఉండాలి. ఒకవైపు హఠయోగ కర్మ సన్యాసము ఉంది. మీది అనంతమైన సన్యాసము. ఇది రాజయోగము. మీరు గృహస్థ వ్యవహారంలో ఉంటూ తండ్రి నుండి వారసత్వాన్ని పొందాలి. ఇది చాలా సహజము. ఇప్పుడు మన సుఖధామపు వృక్షము కనిపిస్తోంది. పరోక్షముగా, ప్రత్యక్షముగా బుద్ధి ద్వారా తెలుసుకుంటారు. సాక్షాత్కారమైనా, అవ్వకపోయినా సరే, భవిష్య స్వరాజధాని కొరకు పురుషార్థం చేస్తారు. లక్ష్యము, ఉద్దేశ్యము ఎదురుగా ఉన్నాయి కదా. లక్ష్మీ-నారాయణుల చిత్రాన్ని చూస్తున్నారు కదా. మాకు సాక్షాత్కారము కలిగితే అప్పుడు విశ్వసిస్తాము అన్నట్లు ఉండకూడదు. ఇది బుద్ధి ద్వారా అర్థం చేసుకోవలసిన విషయము. ఈ కనుల ద్వారా చిత్రాన్ని చూస్తున్నారు కదా. ఇదే మళ్ళీ మీ కనుల ద్వారా చూస్తారు. ఇది రాజయోగము కదా. చిత్రాలైతే ఉన్నాయి కదా, ఇక సాక్షాత్కారము చేయించడానికి ఏముంది అని బుద్ధి కూడా చెప్తుంది. శ్రీకృష్ణుడు సత్యయుగానికి యజమాని కదా. శివుడు పరంధామంలో ఉంటారు. మీరు లక్ష్మీ-నారాయణులుగా అవ్వగలరు, ఇదే మీ లక్ష్యము-ఉద్దేశ్యము. కావున అద్దములో

చూసుకోండి - ఆ దైవీ గుణాలు మాలోకి ఎంతవరకూ వచ్చాయి? తండ్రి ఓర్పునైతే ఎంతో బాగా ఇస్తారు.

ఇప్పుడు చదవాలి. రాజ్యం కోసం జ్ఞానం కావాలి. దానిని తండ్రి ఇస్తున్నారు. ఐ.సి.ఎస్. చదివేవారికి - మేము అతి పెద్ద ఆఫీసర్లుగా అవుతాము అని అందరికన్నా ఎక్కువ నషా ఉంటుంది. నిజానికి వ్యాపార-వ్యవహారాలలో కూడా కోటీశ్వరులుగా అయిపోతారు. బాబా మీకు ఈ ఇచ్చి-పుచ్చుకోవడాల వ్యాపారాన్ని నేర్పిస్తారు. మీరు తండ్రికి గవ్వలను ఇస్తారు, అందుకు బదులుగా 21 జన్మల కొరకు బాబా మిమ్మల్ని స్వర్గాధిపతులుగా తయారుచేస్తారు. ఇది వ్యాపారము కూడా, అలాగే చదువు కూడా. కేవలం వ్యాపారంతో పని అవ్వదు, ప్రపంచ చరిత్ర-భౌగోళముల జ్ఞానం కూడా కావాలి కదా. స్వదర్శన చక్రధారులుగా కూడా అవ్వాలి. ఎంతగా చదువుతారో అంత ఉన్నత పదవిని పొందుతారు. స్వర్గానికి యజమానులుగా అయితే ప్రజలు, నౌకరులు మొదలైనవారు కూడా అవుతారు. ఇప్పుడు కూడా అందరూ - భారత్ మా దేశము అని అంటారు కదా. కానీ రాజు మరియు ప్రజలలో ఎంతో తేడా ఉంటుంది. తండ్రి అంటారు, ఎంత వీలైతే అంత ఉన్నతోన్నతమైన పదవిని పొందండి, మాతా-పితల సమానంగా పురుషార్థం చేయండి. అందరూ సింహాసనంపై కూర్చోరని అర్థం చేయించడం జరుగుతుంది. అయినా కానీ రేస్ చేయించవలసి ఉంటుంది. నంబరువారు పురుషార్థానుసారంగానే రాజ్యాన్ని పొందుతారు. ఎవరు ఎంతగా కల్పపూర్వము పురుషార్థం చేసారో దానిని సాక్షీగా అయి చూస్తారు. ఎవరి పురుషార్థమైనా చల్లబడడం గమనిస్తే దానిని మళ్ళీ తీవ్రతరం చేయడం జరుగుతుంది. మీ పురుషార్థమైతే చాలా చల్లబడినట్లుగా కనిపిస్తోంది, మీకు మమకారము ఏర్పడి ఉంది, ట్రస్టీగా చేసిన తర్వాత ఇంకా మమత్వమెందుకు? మీరు శ్రీమతంపై నడవండి. బాబా, ఇల్లును నిర్మించనా అని అడుగుతారు. నిర్మించండి, ఎందుకు నిర్మించకూడదు, ప్రశాంతంగా ఉండండి. ఈ ఛీ-ఛీ ప్రపంచంలో ఇంకా కొద్ది రోజులు మాత్రమే ఉంటుంది, కావాలంటే విశ్రాంతి తీసుకోండి, పిల్లల వివాహాలు మొదలైనవాటిని చేసుకోండి. తండ్రి అయితే ధనమేమీ తీసుకోరు. వారు దాత. శివబాబా ఈ సమయంలో పిల్లలు ఉండేందుకని ఈ ఇళ్ళను నిర్మించారు. వారు ఉండేందుకైతే ఈ శరీరాన్ని నిమిత్తంగా చేసారు, జీవాత్మలు ఉండేందుకైతే తప్పకుండా ఇళ్ళు కావాలి. కావున పిల్లలైన మీ కొరకే తయారుచేస్తున్నారు. బాబా కూడా ఈ ఇంట్లో కూర్చున్నారు కదా. వారు మన ఆత్మలకు తండ్రి అని, మరియు వీరు శరీరానికి తండ్రి అని మీకు తెలుసు. మిమ్మల్ని దత్తత తీసుకున్నారు. మీరు నా పిల్లలు. మమ్మా, బాబా అని అంటారు కదా, దీనిని దత్తత తీసుకోవడము అని అంటారు. ప్రజాపిత బ్రహ్మకు ఇంతమంది పిల్లలు ఉన్నారు, మరి తప్పకుండా దత్తత తీసుకోబడిన పిల్లలే అవుతారు. పిల్లలైన మిమ్మల్ని దత్తత తీసుకుంటారు. సరస్వతి కూడా కూతురే కదా. ఇవి అర్థం చేసుకోవలసిన చాలా గుహ్యమైన విషయాలు. గీత, భాగవతము మొదలైనవాటినైతే మీరు కూడా చదివారు, ఈ బాబా కూడా చదివారు. కానీ ఇప్పుడైతే శ్రీమతం అనేది డ్రామానుసారంగా లభిస్తుంది. ఏది చెప్పినా అది డ్రామానుసారంగానే చెప్పారు. అందులో తప్పకుండా కళ్యాణమే ఉంటుంది. నష్టం వాటిల్లినా, అందులో కూడా కళ్యాణమే ఉంటుంది. ప్రతి విషయంలోనూ కళ్యాణం ఉంది. శివబాబా ఉన్నదే కళ్యాణకారి, వారి మతము మంచిది. ఒకవేళ ఎవరికైనా దానిపై సంశయం కలిగినట్లయితే శ్రీమతంపై నడవకుండా తమ మతంపై నడుస్తూ ఉంటారు, దీని ద్వారా మోసపోతారు, ఇక అప్పుడు శివబాబా ఏం చేయగలరు. అడుగడుగునా సలహా తీసుకోవాలి. సుప్రీమ్ పండా (మార్గదర్శకుడు) అయితే కూర్చొని ఉన్నారు కదా. చాలామంది పిల్లలు ఈ విషయాన్ని మర్చిపోతారు, ఎందుకంటే యోగములో ఉండరు. యోగాన్ని లేక స్మృతినే యాత్ర అని అంటారు. స్మృతి చేయడం లేదంటే మీరు విశ్రాంతి తీసుకుంటున్నారు - అని భావించండి. యాత్రలకు వెళ్ళి కొందరు విశ్రాంతి తీసుకుంటారు. ఒకవేళ మీరు కూడా విశ్రాంతి తీసుకుంటున్నట్లయితే, స్మృతి చేయకపోతే వికర్మలు కూడా వినాశనమవ్వవు మరియు ముందుకు కూడా వెళ్ళరు. స్మృతి చేయకపోతే సమీపముగా వెళ్ళరు. ఆత్మ అలిసిపోతుంది. తండ్రిని మర్చిపోతుంది. తండ్రి అంటారు, మీరు యాత్రపై నడుస్తున్నారు. ఎటుతిరిగి రాత్రివేళలో మీరు విశ్రాంతి తీసుకుంటారు. రాత్రివేళలో మీరు నిద్రలో ఉన్నప్పుడు యాత్రలో ఉన్నారని కాదు, అలా కాదు, అది విశ్రాంతి మాత్రమే. ఎప్పుడైతే మేల్కొంటారో, అప్పుడు యాత్రలో ఉంటారు. నిద్రలో వికర్మలేమీ వినాశనమవ్వవు. అయితే, కొత్తగా వికర్మలేవీ జరగవు, అంతే. కావున తండ్రి అన్ని విషయాలను అర్థం చేయిస్తారు, కానీ వీటిని ఎవరైనా అమలుపర్చాలి కూడా కదా. అనేక పాయింట్లను వినిపిస్తూ ఉంటారు. ఎప్పుడైతే వారు బ్యారిస్టర్ చదువును చదువుతారో, అప్పుడు బ్యారిస్టర్ పాయింట్లు బుద్ధిలోకి వస్తాయి. డాక్టర్ లేక ఇంజనీరింగ్ చదువు చదివినట్లయితే, డాక్టర్ లేక ఇంజనీర్ గా అవుతారు. ఎవరు ఎటువంటి కోర్సు చేస్తే, ఆ విధంగా తయారవుతారు.

ఇక్కడైతే ఒకే కోర్సు ఉంది. నడుస్తూ ఉండండి, మీ తలపై జన్మజన్మల పాపాల భారము ఎంతో ఉంది. దానిని వినాశనం చేసుకునే ఉపాయం ఒక్కటే - తండ్రిని స్మృతి చేయడము. లేకపోతే పదభ్రష్టులుగా అయిపోతారు. మాల తయారై ఉంది కదా. 9 రత్నాల గురించి కూడా మహిమ ఉంది. అది ఎక్కడి నుండి మొదలైంది అనేది మనుష్యులకు తెలియదు. 8

రత్నాలు ఉన్నారు, వారు రుద్రమాలగా అవుతారు. కావున పురుషార్థము మంచిగా చేయాలి. విద్యార్థులు బాగా చదువుతున్నట్లయితే రిజిస్టర్ ద్వారా అది తల్లిదండ్రులకు కూడా తెలుస్తుంది. ఇక్కడైతే తండ్రియే టీచర్ గా కూడా అవుతారు, కావున అది వారికే తెలుస్తుంది. మీరు తండ్రి వద్దే చదువుకుంటున్నారు. రిజిస్టర్ గురించి కూడా వారికే తెలుస్తుంది. మీరు కూడా మీ రిజిస్టర్ ను అర్థం చేసుకోగలరు - నాలో గుణాలు ఎంతవరకు ఉన్నాయి, నేను ఎంతవరకు ఇతరులను నా సమానంగా తయారుచేస్తున్నాను? మీరు మీ ఎదురుగా ఎవరినైనా చూస్తే, వారు తమ శరీరాన్ని మర్చిపోగలిగేంతటి శక్తి మీలో ఉందా? పిల్లలు ధైర్యమును ఉంచితే భగవంతుడు సహాయం చేస్తారు అని అనడం జరుగుతుంది. తండ్రి ఎంతో సహాయాన్ని అందిస్తారు. మీరు కూడా యోగము యొక్క సహాయాన్ని అందిస్తారు. తండ్రికి కావాల్సింది పవిత్రత యొక్క సహాయమే. మొత్తం పతిత ప్రపంచమంతటినీ యోగబలం ద్వారా పావనంగా తయారుచేయాలి. ఎంతెంతగా యోగ సహాయాన్ని అందిస్తూ ఉంటారో, అంతంతగా బాబా సంతోషపడతారు. ఇది బాబాకు సహాయం చేయడమా లేక తమకు తాము చేసుకోవడమా? మీరు ఎంతగా చదువుతారో, అంత ఉన్నత పదవిని పొందుతారు. ఎంతగా స్మృతి చేస్తారో, అంతగా నాకు పవిత్రతా సహాయాన్ని అందిస్తారు. నేను పతితులను పావనంగా తయారుచేసేందుకు వచ్చాను, పావన ప్రపంచం కొరకు వచ్చాను. పతితులుగా మరియు పావనులుగా ఇక్కడే తయారవుతారు. అది ఉన్నదే నిరాకారీ లోకము. ఓ పతిత పావనా, రండి అని పాడుతారు కూడా. పావన ప్రపంచము అని దేనిని అంటారో అర్థం చేసుకోరు. సీతను రావణుడి జైలు నుండి, దుఃఖము నుండి విడిపించారు, కావున మళ్ళీ సుఖము కావాలి. ఇతరులకు శాంతి ఎంతగానో లభిస్తుంది, కానీ సుఖము కొద్దిగానే లభిస్తుంది. మీకైతే సుఖము ఎంతో లభిస్తుంది, అలాగే దుఃఖము ఎంతో లభిస్తుంది. చివరిలో ఏ ఆత్మలైతే వస్తాయో, అవి కొద్దిగా పాత్రను అభినయించి తిరిగి వెళ్ళిపోతాయి. 1-2 జన్మలను కూడా తీసుకుంటారు, కొద్ది సమయం కొరకు వస్తారు, మళ్ళీ వెళ్ళిపోతారు. మీదైతే 84 జన్మల విషయము. వారిది 1-2 జన్మల విషయం. మీకు 84 జన్మల గురించి తెలుసు. చక్రాన్ని తెలుసుకోవడం ద్వారా చక్రవర్తి రాజులుగా అవుతారు. కానీ వారు అలా అవ్వగలరా. ఈ జ్ఞానం వారి కొరకు లేదు. ఎవరైతే కల్పక్రితము కూడా ఈ జ్ఞానాన్ని తీసుకున్నారో, ఈ జ్ఞానం వారి కొరకే ఉంది. ఇప్పుడు మీరు పురుషార్థం చేయాలి. పురుషార్థం చేసే సమయమిదే, మరియు పురుషార్థమనేది మీ కొరకే ఉంది. దేవీ-దేవతా ధర్మం ఎంతో సుఖాన్ని ఇచ్చేటువంటిది. అంతటి సుఖాన్ని ఇంకెవ్వరూ ఇవ్వలేరు.

ఈ అనాది డ్రామా రచింపబడి ఉంది. అందరికీ హీరో-హీరోయిన్ల పాత్ర అయితే లభించదు. రకరకాల మనుష్యులు ఉన్నారు. వారిలో కూడా మంచివారు, చెడ్డవారు, ఇలా అనేక రకాలవారు ఉన్నారు. శ్రేష్ఠాతి-శ్రేష్ఠులు దేవీ-దేవతలు. శ్రేష్ఠులు అని వారినే అనడం జరుగుతుంది. వారు సత్యయుగంలోనే ఉంటారు. వారి చిత్రాలు కూడా ఉన్నాయి. కానీ వారు ఆ విధంగా ఎలా తయారయ్యారు అన్నది తెలియదు. కొందరు - శ్రీకృష్ణుడు సర్వవ్యాపి అని అంటారు, భగవంతుడు కూడా సర్వవ్యాపి అని అంటారు. ఈ విషయాలన్నింటినీ పిల్లలైన మీరు అర్థం చేసుకున్నారు. అర్థం చేయించేందుకు ఈ లక్ష్యము-ఉద్దేశ్యము ఎంతో బాగుంది. అందరికీ తప్పకుండా ఆహ్వానాన్ని ఇవ్వాలి. వార్తాపత్రికల ద్వారా అందరికీ ఆహ్వానము లభిస్తోంది. ఇప్పుడు చాలా కొద్ది సమయం మాత్రమే మిగిలి ఉంది. ఇప్పటికీ పిల్లలు యాత్ర చేస్తూ-చేస్తూ అలసిపోతారు, కావుననే కూర్చుండిపోతారు. మాయ తుఫానులను సహించలేకపోతారు. యుద్ధ మైదానములో మాయ తప్పకుండా పట్టుకుంటుంది. శక్తివంతులతో మాయ కూడా శక్తివంతంగా అయి పోరాడుతుంది. తుఫానులు తీవ్రంగా వస్తాయి. ఎప్పటి నుండైతే జ్ఞానంలోకి వచ్చానో అప్పటి నుండీ విఘ్నాలు ఎన్నో వస్తున్నాయి, వ్యాపారంలో కూడా నష్టం వచ్చింది అని అంటారు. బాబా అంటారు, జ్ఞానంలోకి వచ్చారు కావున విఘ్నాలు కలుగుతున్నాయి అని భావించకండి. ప్రపంచంలో ఈ విధంగా జరుగుతూనే ఉంటుంది. ఇందులో భయపడకూడదు. కాసేపు శుక్ర దశ, కాసేపు రాహువు దశ, మరి కాసేపు ఇంకో దశ కూర్చుంటుంది. నడుస్తూ-నడుస్తూ ఉండగా కింద పడిపోతారు. రాహు దశ కఠినముగా ఉంటుంది. మాయ తినేయడంతో నల్లగా ఉన్నవారు నల్లగా ఉండిపోతారు. మాయ చెంపదెబ్బ వేసి పూర్తిగా నల్ల ముఖముగా చేసేస్తుంది. మాయ కూడా విజయము పొందుతుంది. కేవలం పిల్లలు మాత్రమే విజయం పొందితే ఇక రాజధాని వెంటనే స్థాపన అయిపోతుంది. గురువును మర్చిపోతే మాయ చెంపదెబ్బ వేస్తుంది. ఇటువంటి ఆత్మిక ప్రియుడిని ప్రేయసి మర్చిపోతుంది. ఇది కూడా ఆశ్చర్యమే కదా! అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. యోగబలము ద్వారా పతిత ప్రపంచాన్ని పావనంగా తయారుచేయడంలో తండ్రికి సహాయకులుగా అవ్వాలి. స్మృతి యాత్రలో విశ్రాంతి తీసుకోకూడదు. ఎటువంటి స్మృతి ఉండాలంటే, దాని ద్వారా ఎదుటివారు తమ శరీరాన్ని కూడా మర్చిపోవాలి.

2. శ్రీమతములో ఎప్పుడూ సంశయాన్ని ఉత్పన్నం చేసి మీ మన్మతముపై నడవకూడదు. ప్రతి విషయంలోనూ సలహా తీసుకుంటూ అందులోనే మీ కళ్యాణముందని భావిస్తూ నడుచుకోవాలి.

వరదానము:- సహయోగపు శుభ భావన ద్వారా ఆత్మిక వాయుమండలాన్ని తయారుచేసే మాస్టర్ దాతా భవ

ఏ విధంగా ప్రకృతి తన వాయుమండలపు ప్రభావాన్ని అనుభూతిని చేయిస్తుందో, ఒక్కోసారి వేడి, ఒక్కోసారి చల్లదనము... అలా ప్రకృతిజీత్, సదా సహయోగి, సహజయోగి ఆత్మలైన మీరు మీ శుభ భావనల ద్వారా ఆత్మిక వాయుమండలాన్ని తయారుచేయటములో సహయోగులుగా అవ్వండి. వారు అలాంటివారు లేక అలా చేస్తారు - ఇలా ఆలోచించకండి. వాయుమండలము ఎటువంటిదైనా గానీ, వ్యక్తులు ఎటువంటివారైనా గానీ నేను సహయోగాన్ని ఇవ్వాలి. దాత పిల్లలు సదా ఇస్తారు. కావున మనసా ద్వారానైనా, వాచా ద్వారానైనా, సంబంధ-సంపర్కముల ద్వారానైనా సహయోగిగా అవ్వండి. కానీ సహయోగిగా తప్పకుండా అవ్వాలి అన్న లక్ష్యమైతే ఉండాలి.

స్లోగన్:- ఇచ్ఛా మాత్రం అవిద్యా స్థితి ద్వారా సర్వుల కోరికలను పూర్తి చేయటమే కామధేనువుగా అవ్వటము.